సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, జూన్ 13 : అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్సలు పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తున్నదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిన్న హైదరాబాద్‌కు చెందిన సావిత్రికి మంజూరైన రూ. లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ మశ్చేందర్, బీఆర్ఎస్ నాయకులు తట్టు నారాయణ, నామ రవికిరణ్, బండిమోహన్, ఏజాజ్‌పాషా, నాగరాజ్, సత్యం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్‌లో..

కల్హేర్, జూన్ 13: సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఖానాపూర్ కేలోని స్వగృహంలో గైని కుమార్‌కు రూ.13,500, కృష్ణవేణికి రూ.36,000 మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నాయకులు నవాబ్ పటేల్, సాయిలు, గోపాల్‌రెడ్డి, అల్లమయ్య, నర్సింహులు, సంగయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఖానాపూర్ కేలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

డయల్ యువర్ డీఎంలో ప్రజా వినతులు

నారాయణఖేడ్, జూన్ 13 : నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా పలువురు డీఎంను ఫోన్‌లో సంప్రదించి పలు రూట్లలో బస్సులను కొనసాగించాల్సిందిగా కోరారు. ఇందులో భాగంగా గాజులపాడ్ మీదుగా కంగ్టి, తడ్కల్, గాంధీనగర్, రాసోల్‌లకు, కంగ్టి నుంచి సంగారెడ్డికి బస్సు నడపాలని, సిర్గాపూర్ మండలం అంతర్గామ్‌కు పాఠశాల సమయానుకూలంగా బస్సు నడపాలని, కల్హేర్ నుంచి పిట్లం, కల్హేర్ నుంచి నిజాంసాగర్‌కు బస్సులు కొనసాగించాలని కోరారు. దీంతో డిపో మేనేజర్ మల్లేశయ్య స్పందిస్తూ ప్రజల విజ్ఞప్తులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

డయల్ యువర్ డీఎంలో భాగంగా ఫోన్‌లో మాట్లాడుతున్న డీఎం మల్లేశయ్య

రుద్రారం వశిష్ట కో స్కూల్ సీజ్

అనుమతులు లేవని ఎంఈవో చర్యలు

పటాన్‌చెరు రూరల్, జూన్ 13 : రుద్రారం గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వశిష్ట కో స్కూల్‌ను పటాన్‌చెరు మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు సీజ్ చేశారు. పటాన్‌చెరు మండలం రుద్రారంలో ప్రముఖ కార్పొరేట్ విద్యా సంస్థకు అనుబంధంగా ఏర్పాటవుతున్న ఈ వశిష్ట కో స్కూల్‌లో నూతనంగా అడ్మిషన్లు ఇస్తున్నారని విద్యాశాఖకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఎంఈవో నాగేశ్వర్‌రావు స్కూల్‌ను తనిఖీ చేశారు. తనిఖీల్లో ఎలాంటి రికార్డులను స్కూల్ స్టాఫ్ చూపించలేదు. తాను ఎంఈవోనని చెబుతూ ఆయన సిబ్బందిని నిలదీశారు. ఈ సందర్భంగా 245 మంది వరకు విద్యార్థులను అడ్మిషన్ ఇచ్చినట్టుగా గుర్తించారు. అదే ప్రాంగణంలో ఇంటర్ విద్యార్థుల అడ్మిషన్లు చురుకుగా జరుపుతున్న సిబ్బంది మాత్రం ఎంఈవో తనఖీకి వచ్చిన పట్టించుకోలేదు. స్కూల్ సిబ్బంది, నిర్వాహకుల నిర్లక్ష్యంను ఎంఈవో జిల్లా విద్యాధికారికి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. డీఈవో ఆదేశాల మేరకు స్కూల్‌ను సీజ్ చేశారు. స్కూల్ అడ్మిషన్లు చేస్తున్న ముఖ్యమైన కార్యాలయాన్ని ఆయన సీజ్ చేసి సంతకం చేశారు. స్కూల్ బిల్డింగ్ ఆవరణలో మురుగు ఏరులై పారుతుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.అనుమతులు లేనందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన వశిష్ట కోస్కూల్‌ను సీజ్ చేశామన్నారు. ఇప్పటివరకు 245 మంది విద్యార్థులను జాయిన్ చేసుకున్నట్లుగా గుర్తించామన్నారు. స్కూల్ పర్మిషన్ల కోసం ఎలాంటి దరఖాస్తులు విద్యాశాఖకు రాలేదన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లలను అనుమతులు ఉన్న స్కూల్‌లోనే జాయిన్ చేయాలని సూచించారు. విద్యాశాఖ అనుమతులు లేని స్కూల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎంఈవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

వశిష్ట కో స్కూల్‌ను సీజ్ చేస్తున్న ఎంఈవో నాగేశ్వర్‌రావు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

జిన్నారం, జూన్ 13 : మహిళలు స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా ఎదగాలని జిన్నారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ రాజు అన్నారు. శుక్రవారం గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ అమీనా అంజుమ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కో-ఆర్డినేటర్ అమీనా అంజుమ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో గ్రామ స్వరాజ్ సంస్థ జిల్లా వ్యాప్తంగా కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సంస్థ తరపున సబ్సిడీపై కుట్టు మిషన్లు కూడా అందిస్తామన్నారు. ఆసక్తి గల మహిళలు 78428530 53, 6300084288 ఈ నంబర్లలో సంప్రదించాలని కోరారు.



జిన్నారంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేనేజర్ రాజు

'ఖేడ్'లో భద్రతా బలగాల కవాతు

నారాయణఖేడ్, జూన్ 13 : నారాయణఖేడ్‌లో శుకవారం ప్రత్యేక భద్రతా బలగాలు కవాతు చేశాయి. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు పట్టణంలో కవాతు నిర్వహించగా, స్థానిక డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై విద్యాచరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిస్థితిపై ప్రజలకు భరోసా కల్పించేందుకు బలగాలు నారాయణఖేడ్‌లో పర్యటించినట్లు చెప్పారు. పట్టణంలోని ప్రధానమైన ప్రదేశాలు, ప్రధాన రహదారులు, భద్రతాపరంగా ముఖ్యమైన స్థలాల గురించి ఆర్ఏఎఫ్ బృందానికి వివరించడంతో పాటు పలు ప్రదేశాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు.

పట్టణంలో సీఐ, ఎస్ఐలతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఆర్ఏఎఫ్ బలగాలు

నేడు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

జహీరాబాద్, జూన్ 13 : నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేయనున్నట్లు మండల తహసీల్దార్ దశరథ్ తెలిపారు. న్యాల్‌కల్, ఝరాసంగం, జహీరాబాద్, కోహీర్, మొగుడంపల్లి మండలాలకు చెందిన 926 మంది లబ్ధిదారులకు ఆయా పథకాల కింద మంజూరైన రూ.9.26 కోట్ల చెక్కులను పంపిణీ చేయనున్నారని తెలిపారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

జిన్నారం, జూన్ 13 : మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో శుక్రవారం అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు స్థానికుల నుంచి భూ సమస్యలపై తాహసీల్దార్ దేవదాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది దరఖాస్తులను స్వీకరించారు. రైతులు స్థానికుల నుంచి 20 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కాగా మండంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రశాంతంగా ముగిసినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్, ఆర్ఐ జయ ప్రకాశ్ నారాయణ, రెవెన్యూ సిబ్బంది మౌలాలి, స్వప్న, రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై దరఖాస్తులు ఇవ్వండి..

సంగారెడ్డి, జూన్ 13 : రైతుల్లో కొంత కాలంగా పరిష్కారం కాని సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు పరిశీలించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ జయరామ్ సూచించారు. పట్టణంలోని 7వ వార్డు కల్వకుంటలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ శేఖర్, నాయకులు వంశీ, నర్సింహా గౌడ్, కృష్ణ, అశోక్ రావు, రాములు, గోవింద రావ్, రైతులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్, జూన్ 13 : మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో జూన్ 3 నుంచి కొనసాగిన రెవెన్యూ సదస్సులు సిర్గాపూర్ జరిగిన గ్రామ సభతో సదస్సులు ముగిశాయని తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు. స్థానిక రైతు వేదికలో జరిగిన ఈ సదస్సులో సిర్గాపూర్‌కు చెందిన 64 మంది తమ భూ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. మండలంలోని మొత్తం 17 రెవెన్యూ గ్రామాలకు కలిపి మొత్తం 249 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. అధికారుల బృందం సభ్యులు, మాజీ సర్పంచ్‌లు జంగం స్వప్న, శ్రీనివాస్‌రావు పాటిల్, రైతులు, సిబ్బంది ఉన్నారు.

జిన్నారం : రాళ్లకత్వ రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

జహీరాబాద్, జూన్ 13 : సంగారెడ్డి జిల్లాలోని ఆయా పట్టణాలు, మండల, గ్రామాల్లోని ప్రైవేటు, కార్పొరేషన్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేషన్ విద్యాసంస్థలను నెలకోల్పుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు ప్రకారం ఆయా పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేయడమే కాకుండా పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫారాలు, ఇతర వస్తువులను విక్రయిస్తూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. గుర్తింపులేని పాఠశాలలు, కళాశాలలపై సంబంధిత జిల్లా అధికారులు దాడులు నిర్వహించి, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు హరీశ్, నాయకులు అభి, చిన్న, సోపియా, గౌసోద్దీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్

డంపింగ్‌యార్డు నుంచి మా ప్రాంతాన్ని రక్షించాలి

గుమ్మడిదల, జూన్ 13 : డంపింగ్‌యార్డు నుంచి పచ్చని పర్యావరణాన్ని రక్షించాలని రైతు జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామశివారులో ఏర్పాటు చేయబోయే డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)ను రద్దు చేయాలని హెచ్చరించారు. డంపింగ్ యార్డు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్ష శుక్రవారానికి 129వ రోజుకు చేరుకున్నది.

రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రైతు జేఏసీ నాయకులు

రెండు రోజులు తాగునీటి సరఫరా నిలిపివేత

జహీరాబాద్, జూన్ 13 : జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి చౌరస్తాలో కొత్తగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నందున శని, ఆదివారాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్న జహీరాబాద్ మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజినీరింగ్ అధికారి గిరీశ్ కుమార్ తెలిపారు. నిమ్జ్ ప్రాజెక్టు కోసం నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొత్తగా పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నందన జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్, మొగుడంపల్లి, ఝరాసంగం మండలాల పరిధిలోని గ్రామాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

స్విమ్మింగ్ పూల్‌లో మునిగి ఒకరి మృతి

గుమ్మడిదల, జూన్13 : గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో అన్నారం మున్సిపల్ వార్డులో నయారా పెట్రోల్ బంక్ వెనకాల ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో ఓ వ్యక్తి ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాగిలాపూర్ మున్సిపల్ వార్డుకు చెందిన గులాం హుస్సేన్ (35) కుమారులతో ఈత కు వెళ్లారు. ఇద్దరు కుమారులు స్విమ్మింగ్ చేస్తుండగా అతను కూడా ఈత కోసం స్విమ్మింగ్ పూల్‌లో దిగాడు. ఈత కొడుతూ ఉండగా ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్లో మునిగిపోవడంతో మృతిచెందాడు. స్విమ్మింగ్ పూల్‌లో పర్యవేక్షకులు లేకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వహిస్తుండటం వల్లనే సరదాగా ఈతకు వచ్చినవారు మృతి చెందుతున్నారని స్థానికుల ఆరోపించారు. ఘటన స్థలానికి గుమ్మడిదల ఎస్సై భరత్ భూషణ్ సిబ్బందితో వచ్చి వివరాలు సేకరించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

జిన్నారం, జూన్ 13 : వందరోజుల ప్రణాళిక కార్యక్రమాలు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 12వ రోజుకు చేరుకున్నాయి. డెంగీ మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది మున్సిపల్ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానికులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ కమిషనర్ మధుసూదన్ రెడ్డి అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్సులు లేని వ్యాపారస్తులకు నోటీసులను అందజేశారు.మేనేజర్ మల్లికార్జున్ స్వామి, ఆర్వో నర్సింహులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ నిర్మలారెడ్డి, వార్డు ఆఫీసర్లు, మెప్మా, ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది మహేందర్, సునీత, మహిళలు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నిర్మలారెడ్డి

సామాజిక సేవతో సమగ్ర విద్య సాధ్యం

ఎంఎన్ఆర్‌ను సందర్శించిన యూనిసెఫ్ ప్రాంతీయ చీఫ్ డాక్టర్ జెలాలెం

సంగారెడ్డి, జూన్ 13 : విద్యాభ్యాసం చేస్తు న్న విద్యార్థులకు సామాజిక సేవలో అవగాహన ఉన్నప్పుడే సమగ్ర విద్య సాధ్యమవుతుందని, ముఖ్యంగా సమాజం నుంచి సేవా విధానం నేర్చుకుంటేనే భవిష్యత్‌లో రాణిస్తారని యునిసెఫ్ ప్రాంతీయ చీఫ్ డాక్టర్ జెలాలెం అభిప్రాయపడ్డారు. శుక్రవారం సంగారెడ్డి మండలం ఫసల్‌వాడీలోని ఎంఎన్ఆర్ యూనివర్సిటీని సందర్శించారు. యూనివర్సిటీ చాన్సలర్ రవివర్మ, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణ చలంతో పాటు నాయకత్వ బృందం, ఆధ్యాపకులు, సిబ్బంది, మెడికల్ కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. యూనివర్సిటీలో ముఖ్యమైన తరగతులను పరిశీలించారు. అనంతరం ఆహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు నివాళులర్పించారు. విద్యార్థుల చదువుతో పాటు సామాజికంగా సేవాభావం కలిగినప్పుడే ఎంచుకున్న రంగంలో రాణిస్తారన్నారు. యునిసెఫ్ ఆరోగ్య నిపుణులు డాక్టర్ శ్రీధర్, ఎంఎన్ఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సత్యనారాయణ, ఎంఎన్ఆర్ దవాఖాన సీఈవో ప్రొఫెసర్ సత్యనారాయణమూర్తి పాల్గొని ప్రసంగించారు.

సభ్యులను సన్మానిస్తున్న యాజమాన్యం

నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి : డీఈవో

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 13 : ఉల్లాస్ కార్యక్రమం ద్వారా సమాజంలో నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక బైపాస్ రోడ్డులోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డీఈవో మాట్లాడారు. జిల్లాను అక్షరాస్యతలో ముందు వరుసలో నిలపడానికి మహిళా సంఘాల సహకారం ఎంతో గొప్పదన్నారు. డీఆర్డీఏ సిబ్బంది అన్ని మండలాల్లో పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. వయోజన విద్య పీవో వెంకట్‌రెడ్డి, ఏపీవో మురళి, డీఆర్డీఏ అదనపు పీడీ జంగారెడ్డి, డీపీఎం జయశ్రీ, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

పంటలు పండిస్తున్నాం..పట్టాలిప్పించండి

కల్హేర్, జూన్ 13: మండల పరిధిలోని మహాదేవుపల్లి గ్రామ శివారులోని 131, 135, 142,170 సర్వే నంబర్లల్లో బోర్లు వేసుకొని కొన్నేండ్లుగా పంటలు పండించుకొని జీవనోపాధి పొందుతున్నామని మహాదేవుపల్లి గ్రామ రైతులు భూభారతి సదస్సులో గోడు వినిపించారు. ఆ భూముల పై మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన 70 మంది రైతులు పట్టాలను తీసుకున్నారు. పట్టాలను తీసుకున్న వారి పేర్లను తొలిగించి పంటలను సాగు చేసుకుంటున్న తమకు ఆ భూములను పట్టా చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు మా సమస్యను పరిష్కరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూ భారతి చట్టంతోనైనా మా ఇబ్బందిని తొలిగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన భూ భారతి సదస్సుకు వచ్చిన అధికారికి మహాదేవుపల్లి గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు.

అధికారికి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

శాస్త్రీయ వ్యవసాయం చేయాలి

కోహీర్, జూన్13 : శాస్త్రీయ వ్యవసాయం ద్వారా రైతులందరూ అభివృద్ధి చెందాలని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ జానయ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్ రైతు వేదికలో పలు గ్రామాల రైతులతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జానయ్య మాట్లాడుతూ రైతులు ముందుగా భూసార పరీక్షలు నిర్వహించి తమ పొలాల్లో అనుకూలమైన పంటలను మాత్రమే సాగు చేయాలని కోరారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడంతో పాటు సాగు ఖర్చును కూడా ఆదా చేయాలని సూచించారు. డ్రిప్పు పైపుల ద్వారా సాగునీటిని అందిస్తే నీరు ఆదా అవుతుందన్నారు. సమావేశంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, సతీశ్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్, ఏవో నవీన్‌కుమార్, ఏఈవోలు స్వాతి రెడ్డి, మౌనికవర్మ, సవిత, ప్రశాంత్, మాజీ జడ్పీటీసీ రాందాస్, రామలింగారెడ్డి, మల్లన్న పాటిల్, మల్లికార్జున్, అశోక్, వీరారెడ్డి, కృష్ణ, రైతులు ఉన్నారు.

బిలాల్‌పూర్ రైతు వేదికలో మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జానయ్య

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

జహీరాబాద్, జూన్ 13 : సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన చక్కని మార్గమని న్యాల్‌కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆయుర్వేద వైద్యాధికారి గణపతిరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బంది, గర్భిణులు, బాలింతలకు యోగాపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు ఒక భాగం కావాలని, ఆరోగ్యంగా జీవించేందుకు యోగాసనాలను అచరించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న నిర్వహించే యోగ కార్యక్రమంలో అం దరూ పాల్గొనాలని కోరారు. వైద్యాధికారి హైమవతి, సిబ్బంది సుదర్శన్, మార్త తదితరులు పాల్గొన్నారు.

యోగసనాలను గురించి అవగాహన కల్పిస్తున్న ఆయుర్వేద వైద్యాధికారి గణపతిరావు

చెత్తంతా రోడ్డు పక్కనే ?

గ్రామాల్లో పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టం వచ్చిన దగ్గర ప్రజలు చెత్తను వేస్తూ రోగాలకు స్వాగతం పలుకుతున్నారు. అధికారులు స్పందించి మునిపల్లి-చందాపూర్ గ్రా మాల మధ్య రోడ్డు పక్కన వేస్తున్న చెత్తను తొలిగించి మునిపల్లి గ్రామ శివారులో నిర్మాణం చేపట్టిన డంపింగ్‌యార్డులో చెత్తను వేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-మునిపల్లి,జూన్ 13

సోయాబీన్ విత్తనాలపై అధికారుల ఆరా

కోహీర్, జూన్ 13 : అధిక దిగుబడుల కోసం అన్నదాతలు కర్ణాటక బాట పట్టారు. సోయాబీన్ విత్తనాలతో తమకు లాభాలు వస్తాయని మూడేండ్లుగా అక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారు. శుక్రవారం కోహీర్ మండలంలోని గురుజువాడ గ్రామానికి రైతులు కర్ణాటకలోని బసవకల్యాణ్ నుంచి వంద బ్యాగుల సోయాబీన్ విత్తనాలను కొనుగోలు చేశారు. దీంతో విషయం తెలుసుకున్న ఎస్సై సతీశ్‌వర్మ, ఏవో నవీన్‌కుమార్ గురుజువాడ గ్రామానికి చేరుకున్నారు. తెలంగాణ విత్తనాలు కాకుండా వేరే రాష్ట్రం నుంచి విత్తనాలను ఎలా తెస్తారని రైతులను ప్రశ్నించారు. సంబంధిత రైతుల నుంచి పూర్తి వివరాలను సేకరించారు. అక్కడి రశీదులను పరిశీలించారు. తాము వ్యాపారం కోసం విత్తనాలను తీసుకురాలేదని వారు అధికారుల దృష్టికి తెచ్చారు. మరోసారి ఇలా జరగకుండా చూడాలని రైతులకు సూచించారు.

ఆటో ద్వారా రైతులకు అందిస్తున్న కర్ణాటక సోయాబీన్ విత్తనాలు

రేపు 108లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

సంగారెడ్డి, జూన్ 13 : క్షతగాత్రులను సమీపంలోని దవాఖానకు చేర్చి బాధితుల ప్రాణాలు కాపాడే అంబులెన్స్ పైలట్(డ్రైవర్స్)లుగా ఉద్యోగ నియామకాలకు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్షయిద్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలను ఇంటర్వ్యూకు తీసుకురావాలని సూచించారు. ఈ నెల 15న సంగారెడ్డిలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో ఉన్న 108 కార్యాలయంలో అభ్యర్థులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు హాజరుకావాలని తెలిపారు.

20 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి

సిర్గాపూర్, జూన్ 13 : మండలంలో కొత్తగా పట్టాదారు పాసు బుక్ పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి హరికృష్ణ శుక్రవారం తెలిపారు. 6 జూన్ 2025 వరకు పట్టా మార్పిడి అయిన రైతులు జూన్ 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు దరఖాస్తుఫారం, పట్టా పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లను ఆయాక్లస్టర్ ఏఈవోలకు దరఖాస్తులు సమర్పించాలని ఏవో కోరారు.

భూసమస్యలు పరిష్కరించుకోవాలి

గుమ్మడిదల, జూన్ 13 : రెవెన్యూ సదస్సులతో అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయని తహసీల్దార్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి మున్సిపల్ వార్డులో తహసీల్దార్ పరమేశం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, పవన్‌కుమార్ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, సరభి నాగేందర్‌గౌడ్, సంజీవరెడ్డి, గోపాల్, వినోద్‌గౌడ్, చక్రపాణి పాల్గొన్నారు.

ఆచార్య దీ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గుమ్మడిదల, జూన్ 13: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం మున్సిపల్‌వార్డులో ఆచార్య దీ స్కూల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రారంభించారు. కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లతారెడ్డి , గుమ్మడిదల ఎస్‌వీఎస్‌హెచ్ స్కూల్ వ్యవస్థాపకులు చిమ్ముల మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ సద్దిప్రవీణా విజయ భాస్కర్‌రెడ్డి నాయకులు పా ల్గొన్నారు.

ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి

జహీరాబాద్, జూన్ 13 : ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం న్యాల్‌కల్ మండలంలోని మెటల్‌కుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల ని ర్మాణానికి ముగ్గులు వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులు ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సామెల్, శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్ కుమార్, మానిక్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మైపాల్, శ్రీకాంత్ పా ల్గొన్నారు.

రికవరీ చేయాలి

సిర్గాపూర్, జూన్ 13 : మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో లెక్క తేలని రూ. రూ.97, 921 రికవరీ చేయాల్సిందేనని జిల్లా అదనపు డీఆర్డీవో బాలరాజ్, జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వర్‌రావు సంబంధిత ఈజీఎస్ అధికారులను ఆదేశించారు. సిర్గాపూర్‌లో జరిగిన ఈజీఎస్ సామాజిక తనిఖీ నివేదికలపై 4వ విడత ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించగా, గ్రామాల్లో జరిపిన సోషల్ ఆడిట్ వివరాలను డీఆర్పీలు బహిర్గతం చేశారు. గ్రామాల్లో డబుల్ జాబ్‌కార్డులకు పని వేతనాలు చెల్లింపులు చేసిన బాధ్యుల నుంచి డబ్బులు రికవరీ చేయాలని అధికారులు చెప్పారు. ఈజీఎస్ పనుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు

రాయికోడ్, జూన్ 13 : ప్రస్తుతం వర్ష కాలం ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యాదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ అన్నారు. శుక్రవారం రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి హాజ రు కానీ అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఏపీవో రామేశ్, మండల ఉపాధిహామీ క్యూసీ విష్ణువర్ధన్‌సాగర్, ఉపాధిహామీ సిబ్బంది తుకప్ప, మూరాలి, వరప్రసాద్, కరుణయ్య, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు మొహమ్మద్ బిలాల్ ఖురేషి, తండ్రి: మొహమ్మద్ ఖాజామైనుద్దీన్, వయస్సు: 23 సంవత్సరాలు, ఇం.నెం. 1-20, కల్బెమాల్ గ్రామం, న్యాల్‌కల్ మండలం. నెం. C8326400 & ఫైల్ నెం. HYJ067328521125 గల నా ఇండియన్ పాస్‌పోర్ట్ మా ఇంట్లో సామాన్లు సర్దుతుండగా పోయినది. ఎవరికైనా ఈ పాస్‌పోర్ట్ దొరికితే తెచ్చి ఇవ్వగలరు లేదా ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు:

8184881284, 9550919781

డాక్యుమెంట్ పోయినది

నా పేరు ఎరుకల ఈరన్న, తండ్రి: లేట్ ఎరుకల చంద్రయ్య, నివాసం: 3-3, ఎల్గోయ్ (గ్రా), ఝరాసంగం (మం), సంగారెడ్డి (జి), తెలంగాణ. నా ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 2454/2014 సంగారెడ్డి పాత బస్టాప్ నుండి వసంత్ నగర్ కాలనీ, రాజంపేటకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది. ఎవరికైనా దొరికితే సంప్రదించండి:

9989078565, 8919229978